ఆంధ్రభూమి వినోదవిశేషాంకం

ఆదివారం 11-9-1977

ఆధునికాంధ్ర సాహిత్యంలో అమర మూర్తులు

— క్రొవ్విడి లక్ష్మీన్న —

తెలుగుసాహిత్యంలో ఇరవయో శతాబ్దిని నవయుగం అరంభం అయింది. ప్రాచీన అర్వాచీన భావ సంఘర్షణ జరిగింది. పాశ్చాత్య దేశాల సాహిత్యధోరణులూ, రచనా ప్రక్రియలూ ఆంధ్ర సారస్వతంలోనూ మొలకలెత్తేయి. భాషాభివృద్ధికీ వాఙ్మయ విస్తృతికీ వ్యవహారిక భాషాసంలనం ముఖ్యం అన్నమాత్రం స్థిరపడిపోయింది. శిష్టులు దైవందినజీవితంలో వాడేభాషని గ్రాంథికాన్ని చేసిన కీ॥శే॥ గిడుగు వెంకటరామమూర్తి పంతులుగారు వందనీయులు వారితోపమానంగా యీ విషయంలో కృషి సలిపిన గురజాడ అప్పారావు కవిపుంగవులున్నూ చిరస్మరణీయులు.

నవయుగంలో పాశ్చాత్య సంస్కృతీ ప్రాబల్యంలో వెలసినది: (1) వాస్తవిక కళామార్గంలో సంఘజీవనం ప్రతిబింబించే రచన నాటకాలు. (2) తేటతెలుగు మడికారంలో మౌనసౌకుమార్యాన్నీ నిత్యపుట హృదయాన్నీ, వ్యక్తపరచే గేయాలు; (3) నీతిబోధనమే ప్రధానం కాకుండా ఆహ్లాదజనకంగా ఉండడమే ప్రధానంగా పెట్టుకున్న కథానికలు మొదలైన రచనారీతులు ఈరీతి రచనలలోని కొందరు నాయికా నాయకుల గురించి స్థాలీపుల కాన్యాయంగా పరిశీలించడమే ఈవ్యాసంలోని ఉద్దేశం.

రచనా మార్గంలో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా ఆంధ్రులకి నవ్యతకీ వైశాలికుడు గురజాడ వీరి "కన్యాశుల్కం" అతిశేషయిన వందనం కలిగించింది. యావదాంధ్రానికి గిరీశం మేనమామ కొడుకు కన్నా దగ్గరవాడయిపోయేడు ఇంత తనువుగా మన హృదయంలో స్థానం యేర్పరచుకున్న ఇతడు అసత్యవుడు పుడా అంటే, కాదు. దీర్ఘదాత్తది లక్షణాలు ఏమైనా ఎట్టేయా అంటే లేదు. పోనీ, అత్యపరివర్తనం కలిగి వికృత పామదైనాడా అంటే అదీలేదు. ఉత్తమనాయకుడికి ఉండవలసిన లక్షణాలు ఏవీ ఇతనిలో కనిపించవు, అని మాత్రమే ఉండి ఉన్నట్టయితే అతను మన హృదయాల్లో కాకుండా లైబ్రరీల్లో ఏదీరువా సొరుగుల్లోనో ఉండిపోయే వాడేమో! మరి ఏకారణంచేత గిరీశం మనలో ఒకడుఅయిపోయి మడుపురాకుండా నిలిచిఉన్నాడూఅంటే, మనలో ఒకడు కావడం మూలాన్నే అని సమాధానం ఒరవక్కువట్టే ఉపాధ్యాయుడి కంటే, ఉత్సాహకరితేకంతో వందరించే తోడివిద్యార్థే కలకాలం జ్ఞానకంగా ఉంటాడు ఎవరి సాంగత్యంవల్లఎక్కువ మేలు చేకూడుతుందీ అన్న ప్రశ్నకి ఇక్కడ జవాబులేదు: ఎవరి పాహచర్యంలో ఆత్మానందం యిమడిస్తుందీ అన్నదే ప్రస్తుతంలో గణనీయం

"గిరీశం వక్కా దగుల్బాజీఅన్నాడు కొందరు. అవును ఆషాఢ భూతులు ఆంధ్రావనిలో కొఱవా! అసలుకీలకం యెక్కడఉందీఅంటే రచనకి దోహదం అయే విషయాల్లో ముఖ్యంఅయింది మానవుడికి సంఘజీవనంలో ఉండే ఉత్సుకత.

evinces in social life is one "The keen interest that man forces behind literature", of the important motive

అర్థంలో యెదరిముఖం వారుచూసుకోవడమేగాని, తమముఖం ఇతరులకి యెలాగ కనిపిస్తుందో తెలుసుకోలేరు. కావ్యదర్పణంలో కవి యీలోటు తీరుస్తాడు లోకం మనలని యెలామాస్తోందో తెలుస్తుంది కావ్యలోకంలో పాత్రలో కాని అవలోకిస్తాం గనక దీన్ని పురస్కరించుకునే వాస్తవికతా మార్గంలో కొత్తుకం యేర్పడుతోంది. అదేదాని విశిష్ట గుణంన్నూ ఈరీతి రచనల్లో కవిమ ఒకట్టుకుని పీఠిలోర చెయ్యడు అన్ని చీవాట్లూతిని "డామిట్, కథ అడ్డంగాతిరిగింది" అని విసుక్కున్నాడు. కాబట్టి అక్కడనుంచీ ఇంకొకవిధకం చేసుకుంటాడన్నమాట కొందరికీవిశాలు అలాగ గడవవలసిందే. అయినా గిరీశంఅంటే అసహ్యం వెయ్యడు. జాలి కలుగుతుంది అసక్త ప్లిష్ట పరిస్థితుల్లో అతని మాటనేర్పూ,

ఛలోక్తి (Wit) సమయస్ఫూర్తి కవిచూసిన ఏమనిషి అతణ్ణి యేవగించుకుంటాడు? ఈ మంచిచెడుగుల కలయికే గిరీశాన్ని పాటి మానవుడుగా చేసింది. లోకంలో ఎంతో మంది గిరీశాల్ని నిత్యంమనం చూస్తూ ఉంటాం అన్నప్రబోధం కలిగించింది. ఈ పట్టున వెరొక సందర్భంలో బసవరాజు అప్పారావుగారు రాసిన పద్యభాగం బాలా చక్కగా అన్వయిస్తుంది—

"లోపమేలేని యుర్తమరూపసుములను
గంటిగాని యదేమొ నాకన్నుల కసు
పీడు మూర్తియె మోదమ్ము నించె
మమ్ము—"

యెంకి

గురజాడవారి గిరీశంలాగే మనహృదయాల్లో మాటిగా హత్తుకు పోయింది సంధూరివారి "యెంకి". గిరీశం తెలివి తేటలూ రంగేలా జీవితం మనలని దిగ్భ్రమనొందిస్తే యెంకిఅమాయికత్వం నిర్వ్యాజా నురాగం మనలని ముగ్ధులని చేస్తాయి. పైకువచ్చిన తళుకూ, పనిలా కాళనైర్మల్యం, పూదేనె తియ్యదనం పంచుకు పుట్టింది యెంకి క్రోధ ద్వేష యీర్ష్యాది అవగుణాలు యేమీ అమలో కనిపించవు. యెంకి ఒక అమాయకపు ఎల్లెవరుచు. సత్యసౌందర్యాలమయిగా ప్రవరించే జానపద వాతావరణంలో పెరిగింది. అమె అకిరాలా ప్రకృతి ముద్దులబిడ్డ అంచేత ఆకల్లి చిన్నెలయిన ప్రేమా, సౌహార్దనిష్కాపట్యం అమెలో మూర్తీభవించినట్టు కానవస్తాయి. ప్రకృతి పుత్రికల మనోభావాలని సునిశితంగా గ్రహించగలయిపల్లె పదుచు—

"పూలమొక్కల్ల నీట
జాలువాని నిజమురిడి
పూలన్ని పీపాపె అలించెనంటాది."

తన భావోద్రేకాన్ని ఆ పూలమొక్కల ఎదుగుపొదుగులలో సవరించుకుంటూ—

"పూలంటు కాలంటి
పున్నెముం దంటాది
వగలమారీ పడుచు
నగదొడిగె నంటాది".

ఈ మాదిరిగా సమ్మోహ నాస్త్రం పారించేయెంకిని చూస్తున్నకొద్దీ "యెంకి వాంటి పిల్లలెదోయ్, లేదోయ్" అనిపించడం సహజం

ఈమెకు తళతళలాడే దగ దగ మెరిసే ఆభరణాలు యేవీ లేవు. నిసర్గ మాధుర్యలావణ్యాలతో తొణికిసలాడే యీ ప్రేమ మయజీవికి కృత్రిమాభరణాలతో పనిలేదు. కావలసిన అలంకారాలు ఆ ప్రకృతిమాతే ప్రసాదించింది ఆపెకషోలం గమనించండి. "పెక్కిట సిన్నీ మధ్య, సెసిలే దాలదు లచ్చు!" ఈ ముఖ లావణ్యానికి తొడు, "మెల్లి పూసల పేరు. పిల్లో పూపులపేరు"తో యెంకి వనలక్ష్మిలాగ రాజిస్తుంది. నాయుడు బావ మంత్రముగ్ధుడవుతాడు— "కళ్ళెత్తిచేసా చాలు, కనకాభిషేకాలు" అని మురిసిపోతాడు. "వాక్కనవ్వేదాలు వాజ్జీల పొయిదురాలు అని ఆ సహజ సౌందర్యాన్ని మనసారా ఉపాసిస్తాడు.

ఇంత ఆపెకి స్వాభావికంగా యేర్పడ్డ నేర్పూ. చతురతానా?—

"పదమూ పాడిందంటె
పాపాలు పోవాలె
కతలూ సెప్పిందంటె
కుతకాల్ల మూంతాలె"—ఈ

ఈ పిల్లిపదుచు తేనెపలుకుల్లో యెంత తియ్యదనం ఉందో హృదయంలో అంత అమాయకం వెల్లివిరిసింది—

"యెనక జల్మంలోన
యెవరమోనంటేసు
నిగ్గొచ్చి నవ్వింది
నీంక నా యెంకి
ముందు మనకే జల్మ
ముందో లెయంటె
తెలతెల్ల బోయింది
పిల్లి నా యెంకి...
ఎన్నాళ్లు మనకోలె
యీసుకమలంటి
కంట పీరెట్టింది
ఇంట నాయెంకి....."

ఎంత అమాయిక! ఎంతటి మనోజ్ఞ మూర్తి!!

ఇట్టి మనవాల కూటికెళితే "గుండె గుబగుబమంటు బయ" మెయ్యడంలో ఆశ్చర్యం లేదు హృదయం నాదుకు కంటికి కాస్త దూరమయ్యే సరికి—

"కళ్ళకేదో మబ్బుకమ్మినట్టుంటాది
నిదరల్లె నావాల్లు నీరవిస్తున్నాది
దూరాన నా రాజుకే రాయిదెనో

ఈరోజు నాధాత లేరాంపాలో" అని అలమటిస్తుంది, ఆపేల "కాకమ్మ పేరైన కకురంపిడా రాజా" అని ఆశపడి సమాధాన పెట్టుకుంటుంది.

యెంకి నిర్మలజీవి నిసర్గకోమల హృదయసహజలావణ్యాతిశయ పున్నమి వెన్నెలలాగ, సెలయేటిమంజులరవంలాగ ప్రశాంతమైన ఉపస్సమయంలో కోకిల కూతలంలాగ మనకి కనిపిస్తుందనే మనలో పారవశ్యం కలుగుతుంది.

కాంతం

మునిమాణిక్యంవారి "కాంతం" లో ఆపాదమస్తకం ఆంధ్రత్వం ఉత్కటంగా కనిపిస్తుంది. ఆమె గడసరి. ఆమెలో పంనార స్త్రీ లక్షణా లన్నీ తక్కువగా అవుపిస్తాయి.

కాంతం గంపెడు పిల్లలతల్లి.మూర్తి భవించిన మాతృదేవి. పిల్లాపాపాతో ఆమె యిల్లు యెప్పుడూ వందిగా ఉంటుంది. ఆపె యింట్లో అడుగు పెట్టిన వాళ్లు కూడా యీవిషయం గుర్తుంచుకోవలసి ఉంటుంది. పిల్లల అల్లరి ఎవరు కాంతమ్మని కలవరపెట్టవు ఆపెకర్తని కలవర పెట్టినట్టు.కాగా "పిల్లలుకాకపోతే మీరూ నేనూనా అల్లరి చేసేదా?" అంటుందామె.

కాంతం పాయిదాలోనం ప్రాణులాదే మనిషికాదు. నిసర్గ రామణీయకం చూరగొంటుంది. పెద్దమనుషులయింట్లో ఉన్నా అంతే— మిత్రులే కావివ్వండి మన్నన మనుషులే కావివ్వండి (యా 'పిల్లలుగల యిల్లు". "మాయింట్లో") పిల్లల అమాయకత్వానికి ఆమె అడ్డు తగలదు. వారి చిలిపి చేష్టల వల్ల వచ్చిన వారికి ఇబ్బందే కలిగినా. తమమాత్రం చిన్నబుచ్చుకోదు. ఈ వాస్తవిక సందర్భం వారు మాత్రం గ్రహించవలా అని ఆమె నిబ్బరం. గ్రహించక పోతే అప్పుడైనా గ్రహించాలని ఆమె ఆశయం—కాదు, ఉద్బోధన.

అందరు ఆంధ్రాంగనల లాగే కాంతానిది విశదమైన ప్రపంచ జ్ఞానం. తిర్తని కంటికెప్పుగా చూసుకుంటుంది ఎక్కడైనా "కాలుజారు" జాడేమానవి. అనేక విధాలుగా శోధిస్తూ ఉంటుంది కూడాను. ఇంతఅమమానమే కలిగిందా, ఆమె క్రాసెగ్జామినేషను రాటికి పోటీగా నిలవడానికి ఓ-ద్యోకేటుమ కుదుర్చుకోవలసిందే ఆ పెనిమిటి.అటువంటి అవస్థల్లో అతణ్ణిచూస్తే జాలీ, ఆమెని తలచుకుంటే భయభక్తులూ కూడా యేర్పడతాయి. ("మేరీ కొరల్") ఇలాగ్గా కొన్ని కొన్నిసందర్భాలోతిర్తని వ్యాసపట్టాలకి దింపి అతగాడిని వినాహింపజేసాడు. ఆమె అడే ప్రతీ మాటలోనూ, ప్రవరించే ప్రతీ దృగంతంలోనూ ఎప్పుడూ ప్రసన్నతా, అనురాగమూ తొణికిస లాడుతూనే ఉంటాయి. ఆమె తలలోని ఎర్రని మందార పువ్వు రాగ రక్తిమని ప్రసరించి తిర్త ఆమ రాగాన్ని పుణికి పుచ్చుకుంటుంది.

కాంతంప్రేమమయి. శీలవతి.ప్రౌఢ. ఆంధ్ర వనితావనిలో వెలసిన పారిజాతం. ఆ కుసుమ పరిమళ వీచికలు యెల్ల కాలమూదాలదికలా వ్యాపించి మనోజ్ఞతని చేకూడుస్తాయి.

సర్వాన్యాప్తమయం వేళ అయింది. ప్రకృతి సృష్టించిన రంగు రంగుల మాలికలు అల్లుకున్న ఆకాశంలో గూళ్ళకు చేరుకోవాలన్న ఆత్రతతో గుంపులు గుంపులుగా బయలు దేరుతున్న పక్షులంకేసి తదేకంగా చూస్తూ అలోచనల్లో మునిగిపోయాడు రవి,

లత మంచం పట్టినప్పటి నుంచి రవి అదోమాదిరిగా తయారయ్యేడు. చూసినవని డాక్టర్లు, చెయ్యని వైద్యం అంటూ లేదు, ఎవరు ఏ-వైద్యం చెప్పినా చేయించాడు. కానీఅనవార్యనిదక్కించుకోలేకపోయేడు.

తమ దాంపత్య జీవితం పాలు పీళ్ళలాగాకలసిపోవాలని వారిద్దరూ మూడు పువ్వులు అడుకాయలుగా కలలు కన్నాడు. మానవుడు జీవితంలో ఎన్నో కలలు కంటాడు కాని అవి అన్నీ నెరవేరవు. రవి జీవితంలోకూడా అలాగే జరిగింది. తండ్రి పరంధామయ్యగారు. ఎంత ప్రతిమాలినా రవి మళ్ళీ పెళ్ళిచేసుకోనివాదించేడు. ఆప్రవ క్తిమల్లితవదగ్గరకు తీసుకురావద్దని తండ్రితో చెప్పేడు. తనలో తానే కుమిలిపోతూరోజురోజుకు దిగజారిపోతున్న రవిని చూసిన పరంధామయ్యగారు అన్నుడప్పుడు ప్రతిమాటా తుండేవాడు, కాని రవి ఆయన మాటల్ని పెడచెవిన పెట్టేవాడు.

పరంధామయ్య గారు చిన్నప్పటి మండి రవిని అల్లారుముద్దుగాపెంచేరు. ఒక్కడేకొడుకుగనుకతన యావదాస్తిని పేరనచేసి, ఎం,ఏ. వరకు కూడా ఉదివిందాడు. ఉద్యోగం చేసే అవసరం లేకపోయినా రవి మాత్రం ఒక ప్యాక్టరీలో మేనేజర్‌గా కుదిరాడు. తండ్రి ఎంతవాదించినా మగాడు తనకాళ్ళ మీద నిలబడాలని అనేవాడు. లంక అంత ఇల్లు, చుట్టూ పహారీ, విశాలమైన పూలతోట. అంత పెద్దఇంటిలో పరంధామయ్యగారు కొడుకు కోడలు నివసిస్తారు. ఎవరూ ఉండేవాడుకాదు. కాని ఎప్పుడయితే తన ఇంటికి వచ్చిన భాగ్యలక్ష్మి (లత) తమ అందరికి అన్యాయం చేసి వెళ్ళిపోయింతో అనాటి నుండి ఇల్లు అంతా స్మశానంగా తయారయింది. ఎనాటికైనా రవిలో మార్పువస్తే, మళ్ళీ పెళ్ళిచేసుకొని పిల్లపాపలతో యిల్లుకళకళలాడుతుంటే తను చూడాలనే కోరికతో కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నారు పరంధామయ్యగారు. కాని రవిలో ఎటువంటి మార్పులు కానరాలేదు, రవి ఉదయం

10 గంటల వేళకి ఇంటి నుండి బయటకి పోయి రాత్రి ఏ 12 గంటలకో గాని ఇల్లు చేరడం లేదు. ఎప్పుడు ఏదో పోగొట్టుకున్న వాడిలా పరధ్యానంగా ఉంటున్నాడు. అంత పెద్దఇంట్లో ఈ మౌనాన్ని భరించలేక ఒకవాటలో తను వుండి తక్కిన వాటాలన్ని అద్దెకు ఇవ్వడానికి నిశ్చయించుకున్నాడు పరంధామయ్య.

కొద్దిరోజులకే ఇంచుమించు అన్ని వాటాలు నిండిపోయాయి. వాళ్ళందరి కలయికతో తన బాధలను మరచిపోగలుగుతున్నాడు. రవిలో ఏమాత్రం మార్పు కనిపించటంలేదు.

* * *

ఒకనాడు గేటు ముందు ఎవరో అమ్మాయి నిలిచాడు రామయ్యతో మాట్లాడటం చూసి లోపలకు రమ్మని పంజ్ఞ చేసేడు. పరంధామయ్యగారు నీలిరంగు చీర, జాకెట్టు, జడనిండా పూలు, కళ్ళనిండా కాటుక. మదదన తిలకం దిద్దుకొని సాక్షాత్తు లక్ష్మీలాఉన్న వనజను చూసి పలకరించకుండా లేక పోయాడు. పరంధామయ్యగారిని చూడగానే వనజ వినయపూర్వకంగా నమస్కరించి తనకు ఒకగది కావాలని అడిగింది. విడిగా ఒకగది ఖాళీగా ఉండడం వలన ఆ గదిని చూపించేడు పరంధామయ్యగారు. వనజ తన పెట్టెబెడ్డింగు వంటసామగ్రి అన్ని రిక్షావాడిద్వారా గదిలో పెట్టించింది. ప్రయాణపు బడలికతో ఉండటంవల్ల అవూటకి హోటలో భోజనం చేసి తిరిగి తన గదికి వచ్చి నడుం వాల్చింది.

* * *

మర్నాడు ఉదయం రవి తోటిలో పువ్వులు కోస్తున్న వనజను చూసి అవాక్కయి పోయాడు. ఒకరినొకరు చూసుకొని ఏంతోకాలంగా ఎరిదయం ఉన్నట్లు తమ చూపుల్ని మరల్చకుండా చూసుకున్నారు. రవికి గతం గుర్తుకు రాసాగింది. చదువుకునే రోజులు ఇలా గుర్తున్నాయి కాము చేసుకున్న ప్రమాణాలు, ఊహించుకున్న కలలు విషమవాలని, కామిద్దరు దంపతులుగా సుఖంగా జీవించాలని ఎన్నో కలలు కన్నాడు.

వనజ హరినవంశంలో పుట్టిన పిల్లయినా ఏంతో అందంగాఉండేది.ఒకనాడు రవి తమ పెళ్ళివిషయం తన తండ్రితో చెప్పి ఎంతో ప్రాధేయపడ్డాడు కాని పరంధామయ్యగారు పూర్వకాలపు మనిషి తనుక తన అధారాల్ని తెంపుకోలేక పసేమిరా ఒప్పుకోనన్నాడు. ఇంతలోనే వనజవాళ్ళ నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అయిపోయింది. దాంతో రవి వనజల కలలు కలుగానే మిగిలిపోయాయి

వనజ ఉత్తరాలకోసం ప్రతిరోజూ ఎదురుచూసేవాడు. కాని తన ఆశలకు విరామే మిగిలింది. వనజ వాళ్ళ నాన్నగారు హఠాత్తుగా జబ్బుచేసి కాశ్మీరంగా తన్ను మూసేడు. ఇంటికి పెద్దదిక్కు వనజే గనుక తన కోరికల్ని చంపుకుని చదువు మానేసి ఉద్యోగంకోసం ప్రయత్నిస్తోందిఒకచిన్నప్యాక్టరీలోగుమాస్తాగా తనకు నీడపు ఎచ్చినందుకు తను ఉన్న ఊరు బదిలి పైయ్యడు వచ్చింది వనజ. మళ్ళీ తను, రవి కలసుకుంటామని కలలోకూడా ఊహించని వనజ ఇప్పుడు రవి ఎదురుగా విద్యున్నా మాటాడే ధైర్యంలేక శిలా ప్రతిమలా నిల్చుండిపోయింది. ఆ మౌనాన్ని భరించలేక రవి వనజను పలకరించేవుగా "సాయంత్రం ఆలా వస్తావా! పీతో మాట్లాడాలి" అన్నాడు అలాగే నన్నటు తల ఊపి తను ఉంటున్న గదివైపు నడిచింది వనజ, ఆరోజు రవి మానిపోయి వున్న గడ్డాన్ని షేవ్ చేసుకుని నీలిరంగు సూట్ వేసుకుని టిప్‌టాప్‌గా తయారయ్యాడు, ఆ వేషంలో చూసిన పరంధామయ్యగారు రవిలో మార్పు వచ్చినందుకు ఎంతో సంబరపడిపోయేడు.

రవి, వనజ మౌనంగా రోజువారగా నడుస్తున్నారు; ఎవరు ముందు మాట్లాడాలో తెలియక తడబడుతున్నారు, అలరికి రవి మెల్లగా సంభాషణ మొదలు పెట్టాడు. తాను స్కూలుమానేసిన దగ్గరనుంచి, దావు ప్రతుకుల మధ్యలో ఉన్న తల్లి కోరికను కాదనలేక లతను పెళ్ళి చేసుకున్నవని, చెప్పి ఆ తరువాత అమె మరణానికి కారణం చెప్పేడు, ఇప్పుడైనా నన్ను పెళ్ళిచేసుకొని ఒక మనిషిగా ఈ సమాజంలో బ్రతికే అవకాశం ఇమ్మని కోరేడు, అన్నీ వింటున్న వనజకు ఈ సమాజం, సంఘంమీద ద్వేషం పుట్టుకువచ్చింది. భార్య చనిపోతే మళ్ళీ పెళ్ళి చేసుకొని తన దాంపత్యని తీర్చుకోనేటందుకుఅర్హతలని ఇచ్చింది ఈసమాజం మగాడికి. కాని అదే ఆడదానికి ఎందుకు ఇవ్వకూడదు? తనకు మాత్రం కోరికలు వుండవా మగాడికి ఇస్తుమిచ్చే ఆడదానికే అహక్కు. అర్థత చేసప్పుడు ఈ మగాళ్ళకి ఎవరిచ్చేరు? ఇదేనా సంఘం? ఇదేనా సమాజం? తామూమనవుల్లో ఒకటికాదా? పెద్దలు తమ ముద్దు మొద్దుల తీర్చుకోవడం కోసం బాల్య వివాహం అనే పాశంతో పెళ్ళిళ్ళు జరిపిస్తారు. ఒకవేళ ఆ అమ్మాయి కాలధర్మం చెందితే బాల వితంతువు అన్న నిరుదాంకితంచేసి కాశ్వతంగా మోడుగా మిగులుస్తారు, దినదినాలివృద్ధి చెందుతున్న నేటినమాజంలో అబలమనసులో గూడ కట్టుకుంటున్న ఆశలు అన్నీ ఇలా అణగారి పోవలసిందేనా— అని తనలో తాను ప్రశ్నించుకుంటూ వనజ రవిని మౌనంగా అనుసరిస్తున్నది.

అప్పటికే బాగా చీకటి పడటంతో వెనుదిరిగి ఇంటికి బయలు దేరేడు. ఇద్దరూ ఇల్లు చేరుకునేసరికి రవిఇంట్లో ఏదో హడావిడిగా ఉండటం గమనించి సరాసరి హాల్లోకి వెళ్ళేడు. హాల్లోఅబాబా అంటు ఎదురుగువచ్చి బాటేసుకున్నంత పనిచేసింది పీల "హాల్లో! హాల్లో అంటు ప్రక్కకు తప్పుకున్నాడు రవి, పీల రవికి పేనత్త కూతురు. భార్య అని పోయిందని విన్నతరువాత ఎలాగైనా రవికి తన కూతురిని ఇచ్చి అస్తిఅంతా స్వాధీనం చేసుకుందామన్న దురాశతో వచ్చింది కామాక్షమ్మ,

* * *

వనజ అటు అఫీసు పని ఇటు ఇంటి పనిచూసుకో లేక తల్లిని చెల్లెలినికూడా తన దగ్గరకే రప్పించుకుంది రోజు రవి వనజ కలసి వెళ్ళి కలిసి వస్తున్నారు. ఒకనాడు రవి వనజతో పెళ్ళి విషయం చెప్పగానే వనజ ఎంతోసంబరపడిపోయింది. కాని తను మోయవలసిన భాధ్యతలు ఉన్నాయని, అని తీరేవరకు తాను పెళ్ళిచేసుకోదలచుకోలేదని కచ్చితంగా చెప్పేసింది. అమాటలకి ఎదురివ్వలేక "అంతవరకు నిరీక్షిస్తాను— అన్నాడు రవి.

కామాక్షమ్మరవి,వనజల ప్రవర్తనను చూసి మండిపడుతూ అలవ్యం అమృత విషం అన్న సామెత గుర్తుకు తెచ్చుకుని అరోజు భోజనాల దగ్గర మెల్లగా తమ్ముడు పరంధామయ్య "రవికిఏమంత వయస్సుమించి పోయిందనిగ? శుభంగా ఈ కార్తికమాసంలో కావలసినన్ని ముహూర్తాలు ఉన్నాయి. నువ్వు ఊఁ అంటే ఏర్పాట్లన్నీ నేను చూసుకుంటాను అని తమ్ముడి సమాధానంకోసం ఎదురు చూడసాగింది. పరంధామయ్యగారికి ఏమి అర్థంకానట్లు వెర్రిగా చూసేడు. "ఓర్నీమతిమండా! తుందనం బొమ్మలాంటి కోడల్ని ఇంట్లో పెట్టుకుని నీకేంపొయ్యకాలంరా" అని అక్కగారి అభిప్రాయం గుప్పిస్తూ మాట్లాడింది ఆ మాట విన్న పరంధామయ్యకు కాళ్ళ క్రింద భూమికదిలినట్లయింది. "అసలు నీలో హిందూస్త్రీకి ఇండవలసిన లక్షణాలేలేవు కత్తిరించినజుట్టు. లాగు ఉర్వా, ఒక బొట్టులేదు, కాటుకలేదు. స్వచ్ఛమైన తెలుగుభాష కూడా రాని అది నాఇంటికోడలా! ఛీ...ఛీ... అంటూ మనస్సులో చీదరించుకున్నాడు ఆయన అయినా తనుమాటగా అంటే అక్కగారి పడుతుందని "పెళ్ళిచేసుకునేవాడువాడి అభిప్రాయంకనుక్కుంటాను" అని ఏళ్ళాంలో చెయ్యికడుక్కొని అక్కడ నుండి వెళ్ళి పోయాడు.

* * *

మర్నాడు రవినిపిలిచిపరంధామయ్యగారు తాపీగా అడిగేడు కాని పీలను పసేమిరా చేసుకోనని చేసుకుంటే వనజనే చేసుకుంటానని కచ్చితంగా చెప్పేశాడు రవి వనజ గురించి గురించి అన్నీ చెప్పేడు కాని మళ్ళీ ఎక్కడ వద్దంటారో అన్న భయంతో ఆమె కులం వివరాలు మాత్రం చెప్పలేదు పిల్లమాత్రం బంగారు బొమ్మ అడపిల్లంటే అలాగ వుండాలి అని కొడుకు చేసుకున్న సెలక్షన్‌ను మెచ్చుకుని "సరే యిదానే నేను వాళ్ళఅమ్మగారితో మాట్లాడితాను" అన్నాడు పరంధామయ్య

రవి తన అదృష్టాన్ని తానే నమ్మలేకపోయాడు ఒక క్షణం. హుషారుగా వనజ ఉన్న వాటా దగ్గరకువచ్చి సంజ్ఞ చేసి పిలిచేడు "ఇవాళ నీకో గుడ్ న్యూస్, త్వరగా తయారవు. సినిమాకెళదాం" అని మళ్ళా లోపలికి వెళ్ళిపోయాడు, ఇద్దరు మస్తాబయి సినిమాకి

బయలుదేరేరు. వనజ ఎంత వారిస్తున్నా ఏం పరవాలేదని ధైర్యం చెప్పి బలవంతగా తీసుకెళ్ళాడు ఇద్దరు ఒకరి ప్రక్కన ఒకరు కూర్చుని సినిమా చూస్తున్నారు. అందులో ప్రతిపట్టంలోను అందులో నటించే నాయికా నాయకులు తాముగానే భావించుకుని తియ్యని అనుభూతినిచెందారు. సినిమా విడిచిపెట్టే సరికి రాత్రి 10 అయింది. వనజవాళ్ళ అమ్మ వర్ధనమ్మ గుమ్మం దగ్గరే కూర్చుని కుముకుపాట్లు పడుతు ఎదురుచూస్తూంది. గేటుతప్పుడు పని ఎదురుగా వస్తున్న వనజను, రవిని చూసి నివ్వెలా మండిపోతూ ఇంట్లోకి వెళ్ళి పోయింది వనజ ఇంట్లోకి వచ్చిన తరువాత నానా చీవాట్లు పెట్టి అందని మానివండ్ల కోసం ఆశపడకూడదని వాళ్ళకి, మనకి తగదని ఆజ్ఞాపించింది.

మర్నాడు పరంధామయ్యగారు వర్ధనమ్మతో అన్ని వివరాలు మాట్లాడారు. వర్ధనమ్మ భయపడుతూనే "మేము పేద కుటుంబీకులం, మా కులం చిన్నది. మీతో మాకు సంబంధాలు కుదరవు నాకు ఇంకో కూతురు పెళ్ళి చెయ్యవలసిన భాధ్యత ఉంది" అని ఏదీ దాచకుండా వివరంగా చెప్పేసింది. పరంధామయ్యగారు ముందు కొంచెం సంశయించినా, తరువాత రోజు రోజుకి మారుతున్న కాలంతో పాటు తాను మారాలని తన అభిప్రాయాలు మార్చుకోవాలని, తానే కాకుండా ప్రతి భారతీయుడు జాతి, కుల, మత భేదాలు పాటించరాదని అంబరిలో ప్రవహించేది ఒకే రక్తం అని ఉపన్యసించుకున్నారు.

"పిల్లలు ఇద్దరు ఇష్టపడ్డారు. మీకు అభ్యంతరం లేకపోతే పెళ్ళి ఏర్పాట్లు చెయ్యండి" అని వెళ్ళి పోయాడు.

ఈ వార్త విన్న వర్ధనమ్మ ఆనందానికి అవధులు లేవు. తన పిల్లలు అదృష్టవంతులని వాళ్ళని పదతల్లగా చూడమని దేవుడిని మనసారా ప్రార్థించింది. ఈ వార్త విన్న కామాక్షమ్మ మండిపడుతూ తనకు రాబోయే ఆస్తి చేజేతులా జారిపోయిందనుకు పానకంలో పుడికలా పచ్చిన వనజను అడిపోసుకుంటూ ఇక అక్కడ ఉండలేక పెట్టేబేడా సర్దుకుని బయలు దేరింది.

* * *

వనజ చెల్లికి కూడా ఒక పడుడిని చూసి ఒకే ముహూర్తానికి చేసేద్దామని రవితో అన్నాడు పరంధామయ్యగారు. తన ఆఫీసులోనే పనిచేస్తున్న రమణి పడుడిగా కుదిర్చేడు రవి. రమణి కూడా అదర్శం గలవాడే కనుక తనకు వరకట్నంతో గాని, కులంతో గాని సంబంధం లేదన్నాడు. ఇద్దరికీ ఒకే పారి దేవుడి సన్నిధిలోనే పైభవంగా పెళ్ళి జరిపించేసేడు పరంధామయ్యగారు. మళ్ళీ తన కొడుకు మామూలు మనిషి అయినందుకు ఆ దేవుడికి తన కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.

ప్రతి అబలకి పెళ్ళిఅయిన మొదటి రాత్రి మధుపురాణిరాత్రి. ఆ రోజు కొసమే ఎన్నో తియ్యని కలలు కంటుంది, ఆరోజుకోసమే తన్నె మనస్సు ఉర్రూతలూగుతుంది. వనజకు కూడా ఆరోజు ప్రసాదించినందుకు ఆ దేవునికి కృతజ్ఞతలు తెలుపుకుంది. రవిని తాను మొదటిసారి చూసినప్పుడే మనసిచ్చింది. జీవితంలో మొదటిసారిగా రవినే కోరుకున్నది. తానులేనిదే తను లేనుకుంది ఎన్నోకలల కన్నది తన కలలు నిజంకావాలని ప్రతిదేవునికి మ్రొక్కుకుంది. నేడు తన ఆశలు నెరవేరేయి. కలజమైంది. తన పెళ్ళికి అంగీకరించిన పరంధామయ్యగారికి, ఇంత మంచిదానను. వరకట్నాలను అరికట్టిన నేటి సమాజాన్నిచదువుల్లోనే అని పండిస్తూ. రవివాడిలోవాలిపోయింది.

ఆంధ్రభూమి

పచిత్ర వారపత్రిక

వినాయకుడు మా ప్రత్యేక సంచిక కోసం స్పెషల్‌గా ముస్తాబయ్యాడు. అయితే ఈ సారి భార్యలతో రావద్దన్నాం. ఫొటోలో దిగడానికి కొంచెం మారాంచేసి ఆలస్యం చేసినా రెండు రకాల పోజులిచ్చేడు.

కవర్ పేజీకి పూజవినాయకుడిగాను చివరి కవర్‌లో మోడరన్ వినాయకుడిగాను వినాయకచవితి ప్రత్యేక సంచిక విడుదలయింది మిమ్మల్ని కడుపుబ్బ నవ్వించే కార్టూన్లు, కథలు, తమాషాలు ఇంకా ఎన్నెన్నో. ఇవన్నీ చెబితే చాలదు మీరు ప్రత్యక్షం కొని చూడాలి.

చాలా పేజీలు — వెల రూపాయే!

వెంటనే మీ కాపీకోసం వెళ్లండి!

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రభూమి పచిత్రవారపత్రిక

సికింద్రాబాద్—3